జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 5 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 4



# గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్తు పై సమీక్ష



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ స్టేషన్ సెక్టర్ అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ తో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్త్ పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా,ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా.. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా వినియోగించుకునేలా పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని అన్నారు.గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మద్యం విక్రయాలు జరిపే బెల్ట్ షాపులను కట్టడి చేయాలని ఆదేశించారు .సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ,కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మహేష్, ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి పాల్గొన్నారు.




# అటవీ భూముల ఆక్రమణ ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దు

- పోడు భూములలో 11 కేవి లైన్ ఇన్సులేషన్ కు ప్రతిపాదనలు
- వైల్డ్ లైఫ్ సంరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి
- కోతుల సమస్య పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలి
- అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** జిల్లాలోని అటవీ భూముల ఆక్రమణకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్పష్టం చేశారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి కాల్వల నిర్మాణానికి అవసరమైన అటవీ భూముల సేకరణ నిమిత్తం అటవీ శాఖకు ప్రత్యామ్నాయ భూ కేటాయింపు కోసం గిరిజన కార్పోరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న 100 ఎకరాలు బదిలీ చేసేందుకు కార్యాచరణ చేపట్టాలని సూచించారు. భూమిని గుర్తించి 15 రోజులు గడిచినప్పటికీ ఎటువంటి పురోగతి లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజన కార్పొరేషన్ సొసైటీ భూములకు సంబంధించి ప్రత్యేకంగా సర్వేయర్ లను కేటాయించి భూముల సర్వే వెంటనే చేపట్టాలని, సోమవారం నాటికి 100 ఎకరాల భూమి సిఏ కోసం బదలాయింపు ప్రక్రియ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. పోడు భూముల పట్టా పొందిన కొంత మంది రైతులను మభ్యపెట్టి సమీపంలో ఉన్న అటవీ భూముల ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందుతుందని, రెవెన్యూ శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు

మిగతా 2 లో...



# ఆహార శుద్ధి రంగంలో నిపుణుల కొరత పరిష్కారానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి..?

- ప్రత్యేక శిక్షణ, సాంకేతికతల వినియోగం వివరాలు తెలపండి
- లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర సహాయ మంత్రి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ఆహార శుద్ధి రంగంలో నైపుణ్య లోటును పూరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని, కేవలం మూడు శాతం కార్మికులకు మాత్రమే ప్రత్యేక శిక్షణ ఉన్న నేపథ్యంలో సాంకేతికతల వినియోగ వివరాలు తెలపాల్సిందిగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు.పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా ఈ అంశాన్ని లేవనెత్తగా కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల సహాయ మంత్రి రవ్ నీత్ సింగ్ బిట్టూ గురువారం

మిగతా 2 లో...

# కలెక్టరేట్ లో ప్రతిష్టాపనకు సిద్ధంగా తెలంగాణ తల్లి విగ్రహం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- చివరి దశలో నిర్మాణ పనులు.. తుది మెరుగులు దిద్దుకుంటున్న దిమ్మెలు
- కలెక్టరేట్ లో ఏర్పాటు చేసే తెలంగాణ తల్లి విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యిందని, విగ్రహ ప్రతిష్టాపన పనులు ముమ్మరంగా నడుస్తూ చివరి దశకు చేరాయని

మిగతా 2 లో...

# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పంచాయతీ ఎన్నికలపై ఎన్నికల కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక పంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల

మిగతా 2 లో...

# అటవీ భూముల ఆక్రమణ ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దు

(మొదటి పేజీ తరువాయి...)

అప్రమత్తంగా ఉంటూ ఇంచు అటవీ భూమి కూడా అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.వైల్డ్ లైఫ్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అటవీ జంతువులను వేటాడితే 25 వేల నుంచి లక్ష రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. పోడు భూముల పట్టా ఉన్న ఎవరైనా అడవి జంతువుల వేటకు పాల్పడిన, అటవీ భూముల ఆక్రమణకు ప్రయత్నించిన గతంలో జారీ చేసిన పట్టా రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ ప్రాంతంలో పోడు భూములలో 11 కేవి లైన్ లలో ప్రాధాన్యత క్రమంలో ఇన్సులేట్ చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.నీలాద్రి అర్బన్ పార్క్ పక్కన ఉన్న సింగరేణి కాలరీస్ బ్లాస్టింగ్ సమయంలో జింకలు పార్క్ కాంపౌండ్ దూకి రోడ్డు పైకి వచ్చి ప్రమాదాల బారిన పడుతున్నాయని, పార్క్ కాంపౌండ్ వాల్ ఎత్తును వీలైనంత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ఎఫ్.ఆర్.ఓ. దగ్గర ఉండి అవసరం మేరకు నిర్మాణ పనులు జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.నీలాద్రి, వెలుగుమట్ల, పులిగుండాల అర్బన్ పార్క్ లను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.యువత, పిల్లలను ఆకర్షించేలా అర్బన్ పార్క్ లో జంతువులను ఏర్పాటు చేయాలని అన్నారు. నైట్ సఫారీ ఏర్పాటు అవకాశాలు పరిశీలించాలని అన్నారు.అటవీ ప్రాంతంలో జరిగే నిర్మాణాలలో తప్పని సరిగా డ్యూరబుల్ పరికరాలు వినియోగించాలని అన్నారు. గ్రామం నుంచి కలెక్టర్ క్యాంపు కార్యాలయం వరకు కోతుల సమస్య ఉందని అన్నారు. రోడ్డుపై ఎక్కడ కూడా కోతులకు ఆహార పదార్థాలు ఇవ్వవద్దని, దీనికి సంబంధించి అవగాహన కార్యక్రమాలు, బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ గిరిజనులు సాగుచేసే భూములకు ప్రభుత్వం అందించిన పోడు పట్టాలు ఎట్టి పరిస్థితుల్లో విస్తరించడానికి వీలు లేదని,పొడుపట్టాల్లో సమీపంలో ఉన్న అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ భూముల బండ్ లపై ఉపాధి హామీ క్రింద గచ్చకాయ ప్లాంటేషన్ చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రతి జిల్లా నుంచి వెట్ ల్యాండ్ లను గుర్తించి వాటి సంరక్షణకు నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మొదటి విడత చింతకాని మండలంలో తుమ్మలమ్మ చెరువు వద్ద వెట్ ల్యాండ్ గుర్తించామని, దీని సంరక్షణకు నోటిఫికేషన్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రెండవ విడతలో జిల్లాలో కనీసం 100 వెట్ ల్యాండ్ గుర్తించి నోటిఫికేషన్ జారీ చేయాలని, వెట్ ల్యాండ్ వద్ద ఎక్కడైనా పర్యాటకంగా అభివృద్ధి చేయాలంటే 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్ వస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వెట్ లాండ్స్ లను ప్రభుత్వ శాఖలకు, అసైన్మెంట్ కు కేటాయించిన వివరాలను గ్రామాల వారీగా అందించాలని అన్నారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి , జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, వ్యవసాయ,హార్టికల్చర్,అగ్నిమాపక, విద్యుత్, మైన్స్,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు,పంచాయతీ రాజ్, గ్రౌండ్ వాటర్,సింగరేణి అధికారులు, తహసిల్దార్ లు, ఎఫ్ఆర్ఓలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆహార శుద్ధి రంగంలో నిపుణుల కొరత పరిష్కారానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి..?

(మొదటి పేజీ తరువాయి...)

లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.ఎఫ్ఐసీఎస్ఐ ద్వారా చర్యలు నైపుణ్య శిక్షణ కోసం ఫుడ్ ఇండస్ట్రీ కెపాసిటీ అండ్ స్కిల్ ఇనిషియేటివ్ ( ఎఫ్ఐసీఎస్ఐ ), జాతీయ నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక మంత్రిత్వ శాఖ ద్వారా సెక్టర్ స్కిల్ కౌన్సిల్ ఆమోదించిన 60 విభాగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు.సాంకేతిక సంస్థలతో కలిసి 2.72 లక్షల మందికి శిక్షణ సర్టిఫికెట్లు ఎఫ్ఐసిఎస్ఐ విద్య, సాంకేతిక సంస్థలతో కలిసి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కేంద్ర సహాయ మంత్రి పేర్కొన్నారు.2015–16 నుంచి ఇప్పటివరకు 2.72 లక్షల మందికి శిక్షణ అందించి సర్టిఫికెట్లు ఇచ్చినట్లు తెలిపారు.ఇంకా 2.60 లక్షల మంది పిఎంకెవివై ద్వారా..విద్యాసంస్థలు, ఆహార శుద్ధి కేంద్రాల్లో శిక్షణ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.ప్రమాణాలు పాటించే యూనిట్లకు ప్రాధాన్యం ఎన్ఐఎఫ్ టియం తంజావూరు 110 కంటే ఎక్కువ టెక్నాలజీలు అభివృద్ధి చేయగా ఇప్పటికే 75కు పైగా , కుండ్లీ 52 సాంకేతికతలను పరిశ్రమలకు, స్టార్టప్ లకు అందజేసినట్లు పేర్కొన్నారు.మొబైల్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, 3డీ, పోషక విలువలతో కూడిన ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. రెండు సంస్థల శిక్షణ కార్యక్రమాలు ఆధునిక సాంకేతికతలకు అనుగుణంగా రూపొందించబడ్డాయని,యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.

## ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం

(మొదటి పేజీ తరువాయి...)

అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి పాల్గొన్నారు.పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక,పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు,నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు,తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు సంబంధించి ఫలితాలు నిబంధనల ప్రకారం ప్రకటించాలని అన్నారు.అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదుప్ దురిశెట్టి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం,మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు.మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8 రెండవ విడత, 12, మూడవ విడత,15 ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ ,సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిలుగుమాడులోఘనంగా ఉప ముఖ్య మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు



**మధిర ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు మధిర మండల కాంగ్రెస్ నాయకులు యన్నం కోటేశ్వరరావు రజిని ఆధ్వర్యంలో జిలుగుమాడు గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పుష్ప గుచ్ఛంతో అభినందించడం జరిగినది ఈ సందర్భంగా యన్నం కోటేశ్వరరావు మాట్లాడుతూ నందిని విక్రమార్క ప్రజా సేవలో మరిన్ని సేవలు చేసి ప్రజల గుండెల్లో నిలవాలని ప్రజా జీవితంలో ఉన్నత పదవులు సాధించాలని మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమం క్రమంలో జిలుగుమాడు గ్రామకాంగ్రెస్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ప్రతిష్టాపనకు సిద్ధంగా తెలంగాణ తల్లి విగ్రహం

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ ఆవరణ నందు ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ గురువార పరిశీలించారు. కలెక్టరేట్ కు మరింత ఆకర్షణ వచ్చే విధంగా విగ్రహ ఏర్పాటు ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర సాంస్కృతిక చిహ్నమైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కలెక్టరేట్ నందు ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నామని అన్నారు. విగ్రహ ప్రతిష్టాపన పనులు ముమ్మరంగా నడుస్తుండగా చివరి దశకు చేరాయని తెలిపారు. ప్రభుత్వ ఆదేశం ప్రకారం 33 జిల్లాల్లోని కలెక్టరేట్ల ఆవరణలోనూ విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారని, రాష్ట్ర సెక్రటేరియట్ లో ఉండే తెలంగాణ తల్లి తరహాలో విగ్రహం 12 అడుగులు, పీఠం 2 అడుగులు,దిమ్మె 4 అడుగులతో కలిపి మొత్తంగా 20 అడుగుల ఎత్తు కలెక్టరేట్ విగ్రహం ఉండనుందని అన్నారు.సబ్బండ వర్గాల ఆకాంక్షలకు స్ఫూర్తిగా సంప్రదాయ పల్లెటూరి మహిళా రైతుగా, స్త్రీ మూర్తిగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారని వివరించారు.ఖమ్మం కలెక్టరేట్ లో ప్రతిష్టించబోయే తెలంగాణ తల్లి విగ్రహం వివిధ పనులపై వచ్చే ప్రజలను మరింతగా ఆకట్టుకుంటుందని, పనుల నాణ్యతలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా విగ్రహ ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత ఇంజనీర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సేవా చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

- **జనరల్ బాడీ మీటింగ్ లో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ జగదీష్ వెల్లడి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక నిరుపేద కుటుంబాలకు గూడు, తిండి, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు చేపట్టిందని క్లబ్ ప్రెసిడెంట్,మమత సూపర్ స్పెషాలిటీ ప్రొఫెసర్ డాక్టర్ జగదీష్ అన్నారు. గురువారం ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్ లో ఉన్న లయన్స్ క్లబ్ కార్యాలయంలో సభ్యులతో జనరల్ బాడీ సమావేశం ను నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో 50 విభిన్న సేవా కార్యక్రమాలు నిర్వహించి,నిరుపేదలకు తమ వంతుగా సేవ చేసినట్లు పేర్కొన్నారు. మహిళలకు కుట్టుమిషన్లు,నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, బ్లడ్ క్యాంపులు ఇతరేతర వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.ముమ్మందు కూడా సభ్యుల సహకారంతో మరింత సేవ చేయదల్చినట్లు తెలిపారు. క్లబ్ గవర్నర్ ఆదేశాల మేరకు అన్నదానం,టీచర్స్ డే,మదర్స్ డే వంటి కార్యక్రమాల పలువురి సేవను గుర్తించి సన్మానించడం జరిగిందన్నారు.ఈసందర్భంగా ఇరువురి మహిళలకు కుట్టు మిషన్లను లయన్స్ క్లబ్ ద్వారా పంపిణీ చేశారు.క్లబ్ కు ఆర్థిక చేయుతను అందించే వారిని,కొత్తగా సభ్యులుగా చేరిన పలువురికి మెమోంటోలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ జనరల్ బాడీ మీటింగ్ లో సెక్రెటరీ నాగేశ్వరరావు, ట్రెజరర్ దుర్గాప్రసాద్, సీనియర్ సభ్యులు విశ్వేశ్వరావు,డిపి రావు, రాఘవ రెడ్డి,డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు,డాక్టర్ కిషన్ రావు,గోంగూర వెంకటేశ్వరరావు (జీవి), కంభంపాటి నారాయణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రెటరీ సోమ నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు.

## మధిర ప్రాంతీయ కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో టెట్ పై అవగాహన సదస్సు

- **శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శులు షేక్ నాగూర్ వలి,అనుమోలు కోటేశ్వర రావు**



**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రాంతీయ కార్యాలయం, మధిర నందు టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్ పై ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు జరిగింది సదస్సు ను ఉద్దేశించి టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శులు షేక్ నాగూర్ వలి, అనుమోలు కోటేశ్వర రావు లు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణా తరగతులను ఉపయోగించుకొని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో టెట్ పరీక్ష క్వాలిఫై కావాలని ఆకాంక్షించారు. కేంద్రం విద్యా హక్కు చట్టం లోని 23ను సవరించి సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ మధిర మండల అధ్యక్ష కార్యదర్శులు బండారు నాగరాజు, ఈ .వీరయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో జిల్లా కార్యదర్శులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రతి రోజూ సాయంత్రం 6గం.ల నుండి జరుగుతున్న శిక్షణా తరగతులను ఉపాధ్యాయులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సదస్సులో అను పబ్లికేషన్ అధినేత పొన్నగంటి శివయ్య ఉపాధ్యాయులకు విషయ వివరణ, టెట్ పరీక్ష మెళుకువలు తెలిపారు. ఈ సదస్సులో టీఎస్ యుటిఎఫ్ మధిర మండల ఉపాధ్యక్షులు కాజా సునిత, కోశాధికారి బి చెన్నయ్య, మహ్మద్ రఫి కార్యదర్శులు జిబిఎంఎస్ రాణి, డి కవిత, చేడె రాణి, మల్లరాజు, లంకా నాగేశ్వరరావు, వి కొండల రావు, షేక్ లాల్ అహ్మద్, బొబ్బిళ్ళపాటి రమేష్ బాబు, పఠాన్ బాజిఖాన్, నిమ్మగడ్డ గోపీచంద్,డి మహేంద్ర కుమార్ మరియూ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చెరుకుపల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా బొమ్మారెడ్డి

- అధిష్ఠానం ఆదేశం మేరకు విజయ్ కుమార్ రెడ్డి





**సత్తుపల్లి డిసెంబర్04(ప్రజా జ్యోతి)** సర్పంచి ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీలో జోరుగా సర్పంచుల లో విపరీతంగా పోటీ పెరుగుతుంది. మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామ పంచాయతీ అధిష్టానం ఆదేశాల మేర కు బొమ్మారెడ్డి విజయ్ కుమార్ రెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలతో ఆయనను కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా బొమ్మ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవ చేసేందుకు నేను సిద్ధంగానే ఉన్నానని, నా మీద నమ్మకంతో అధిష్టానం సర్పంచి పదవికి అర్హుడనని నిర్ణయించడం గర్వంగా ఉందని, అధిష్టానం అందరికీ ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరితో కలిసి అభివృద్ధి కోసం కృషి చేస్తానని, గతంలో కూడా 2001 నుండి 2006 వరకు ఏకగ్రీవంగా మా అమ్మ సర్వేశ్వరి సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ఇచ్చారని, 2006 నుండి 2011 వరకు నేను సర్పంచ్ గా పనిచేశానని, 2001 నుండి గ్రామంలో వీధిలైట్లు,తాగునీరు, సాగునీరు, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించానని, ప్రతి ఒక్కరికి నేను ఉన్నానని ధైర్యాన్ని నింపానని, అదేవిధంగా గ్రామస్తులు కూడా నన్ను మంచిగా ఆశీర్వదించి, అభివృద్ధి కోసం మంచి సపోర్ట్ ఇచ్చారని అన్నారు. అంతేగాకుండా 2013 నుండి 2020 వరకు సొసైటీ అధ్యక్షుడుగా ఏడు సంవత్సరాలు పరిపాలన అందించానని, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకున్నానని, ప్రజాసేవకే మా కుటుంబం పరిమితం అయిందని,అదే మంచితనంతో 2020నుంచి సొసైటీ డైరెక్టర్ గా నాకు పదవి ఇచ్చారు అనటానికి, మా సేవకు గుర్తింపు ఉంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి గ్రామంలోని ప్రతి ఒక్కరితో కలిసి వారికి కావలసిన సహాయ సహకారాలు సమిష్టిగా కలిసి ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా చేస్తున్నానని, ఏ నిర్ణయం తీసుకున్నా గ్రామానికి కట్టుబడి పనిచేస్తున్నామని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిపిస్తే గ్రామాభివృద్ధికి మరింత కృషి చేసి చెరుకుపల్లిని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని తెలియజేశారు. అధిష్టానం పెద్దలు వారి నమ్మకాన్ని గౌరవపరిచే విధంగా పనులు చేపిస్తానని అన్నారు.

## తల్లాడ సర్పంచ్ గా నామినేషన్ వేసిన పెరిక నాగేశ్వరరావు



**తల్లాడ, డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ పట్టణానికి చెందిన పెరిక నాగేశ్వరావు ( చిన్నబ్బాయి )తల్లాడ సర్పంచ్ గా బి ఆర్ యస్ పార్టీ తరుపున గురువారం నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందించడం జరిగింది.బి ఆర్ యస్ పార్టీ కి మద్దతు తెలిపిన టీడీపీ, సిపిఎం పార్టీలు, మిత్రపక్షలతో కలిసి ర్యాలీగా నడుచుకుంటూ వచ్చి నామినేషన్ వేశా రు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు సరికొండ. శ్రీనివాసరాజు, సిపిఎం పార్టీ నాయకులు గుంటుపల్లి వెంకటయ్య, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, టీడీపీ పట్టణ అధ్యక్షులు మొక్క. క్రిష్ణర్జున్, బి ఆర్ యస్ పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్,నాయకులు దగ్గుల. శ్రీనివాస రెడ్డి, గుండ్ల. నాగయ్య, గుండ్ల.వెంకటి, దగ్గుల. రాజశేఖర్ రెడ్డి,కొమ్మినేని. సత్యనారాయణ, బొడ్డు. మల్లయ్య, అనుమోలు. క్రిష్ణ,మొక్క. సత్యనారాయణ, వేమిరెడ్డి. నాగిరెడ్డి,కర్నాటి. లక్ష్మరెడ్డి,కిషోర్ రెడ్డి, ముకర. దొనేష్, సరికొండ. కస్తూరి రాజు ,సంఘసాని. శ్రీను పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలి

- అడిషనల్ డీసీపీ లా & అర్డర్ ప్రసాద్ రావు



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** గ్రామ పంచాయతీ ఎన్నికల పురస్కరించుకొని ఖమ్మం డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రఘునాథపాలెం మండలంలో ఎన్నికలకు నామినేషన్ వేసిన సర్పంచులు, వార్డ్ సభ్యుల అభ్యర్థులతో గణేష్ గార్డెన్ లో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. ఎన్నికలను నిస్పాక్షిక్షంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమని, స్థానిక ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని, కాబట్టి ప్రతీ ఒక్కరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయ బ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే వాతావరణాన్ని కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యతని అన్నారు.

## చెన్నూరు నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్



**కల్లూరు డిసెంబర్ 04 ప్రజా జ్యోతి** కల్లూరు మండలం చెన్నూరు గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని గురువారం సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మరియు ఎన్నికల పర్యవేక్షణ పరిశీలన అధికారి విజేత హెల్ప్ డెస్క్ పరిశీలన రిజిస్టర్ ధృవీకరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ గ్రామపంచాయతీ కార్యదర్శిలు బి ఉపేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో జోరుగా నామినేషన్లు



**వేంసూరు:నవంబర్ 4 ప్రజాజ్యోతి** మండలం లో ఈ రోజు నామినేషన్ జోరుగా కొనసాగాయిభరణిపాడు సర్పంచ్ అభ్యర్థిగా పర్సా ప్రసాదరావు నామినేషన్ వేశారు భీమవరం సర్పంచ్ అభ్యర్థిగా వంట్లా రమేష్ తన అభిమానులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. భీమవరం నుంచి వేంసూర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వెంకటాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సాధు లక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు మొద్దులగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సీనియర్ నాయకులు నాయుడు బాపూజీ నామినేషన్ దాఖలు చేశారు. ఇదే గ్రామ పంచాయతీ నుంచి దొడ్డ శోభనాచలం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. కల్లూరుగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిక్కుల నాగమణి నామినేషన్ దాఖలు చేశారు. రామన్నపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా జుంజునూరి నిర్మల నామినేషన్ వేశారుమండల పరిధి లోని కందుకూరు గ్రామ,పంచాయతీ నుంచి మందలపు శ్రీనివాసరెడ్డి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు పల్లెవాడ గ్రామ పంచాయతీ ఏకగ్రీవంనామినేషన్ దాఖలు చేస్తున్న పొట్లపల్లి శ్రీదేవి లింగపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన యర్రా రమేష్ లింగపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు భారీ ర్యాలీతో తరలిన యర్రా సత్యనారాయణచౌడవరం తండా గ్రామ పంచాయతీ నుంచి నామినేషన్ దాఖలు చేయనున్న భర్మావత్ రాము చౌడవరం తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్న మూడు రామదాసు చౌడవరం గ్రామ పంచాయతీ నుంచి నామినేషన్ దాఖలు చేయనున్న నల్లిబోయిన నాగలక్ష్మి కందుకూరు గ్రామ పంచాయతీ నుంచి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మందపాటి వెంకటరెడ్డి (చినబాబు)కందుకూరు గ్రామ పంచాయతీ నుంచి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన గొర్ల వెంకటప్పారెడ్డి మర్లపాడు గ్రామ పంచాయతీ నుంచి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పిల్లి వెంకటేశ్వరరావుబీరాపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్న రావూరి చిన్న వెంకటేశ్వర్లు శంభునిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నల్లమోతు శివ జయలక్ష్మీపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా చలపతిరావు నామినేషన్ దాఖలు వేంసూరు గ్రామ పంచాయతీ నుంచి సర్పంచ్ అభ్యర్థులుగా భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేసిన భార్యాభర్తలు బింగి గాంధీ, బింగి నర్మద కల్లూరుగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నీలపాల నాగమణి కల్లూరుగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన గొర్ల సునీతవైయస్ బంజర గ్రామ పంచాయతీ నుంచి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కణమతరెడ్డి రంగారెడ్డి

## సమస్యాత్మక గ్రామాలను సందర్శించిన టాస్క్ ఫోర్స్ ఏసీపీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ గురువారం కొణిజర్ల, లింగగుడెం గ్రామాలను సందర్శించి స్థానిక ప్రజలతో మాట్లాడారు. ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పోలీస్ యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుందని భరోసా కల్పించారు. ఘర్షణలకు తావు లేకుండా గ్రామస్తులందరూ సామరస్యంగా ఉండాలి సూచించారు.

## ఖమ్మం జూనియర్ కబడ్డీ జట్టుకు కిట్ల పంపిణీ

- రాష్ట్రస్థాయిలో మెరిసేయాలని దయాకర్ రెడ్డి పిలుపు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** మహబూబ్‌నగర్‌లో ఈ నెల 5 నుంచి నుంచి ప్రారంభమయ్యే జూనియర్ బాలుర తెలంగాణ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఖమ్మం జిల్లా జట్టు సిద్ధమైంది. ఈ నెల 5 నుంచి 7 వరకు జరిగే ఈ పోటీల్లో పాల్గొననున్న ఖమ్మం జట్టుకు తుంబూరు దయాకర్ రెడ్డి ప్రత్యేకంగా కబడ్డీ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జట్టు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఎక్కువమంది యువ క్రీడాకారులు ఎంపికయ్యేలా శ్రమించాలని సూచించారు. జట్టుకు మెరుగైన సాధన కోసం మ్యట్‌ను కూడా ఏర్పాటు చేస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు.

## ఏకగ్రీవ పంచాయతీలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక జిల్లాలో చాలా చోట్ల కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారని అందుకు సహకరించిన అందరికీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎంతో ఆకర్షితులవుతున్నారని అన్నా రు.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలు, గృహ జ్యోతి,మహాలక్ష్మి, ఇద్దరమ్మ చీర పంపిణీ వంటి కార్యక్రమాలను ఇవన్నీ నేడు అభివృద్ధి కి చిరునామా గా ఉన్నాయని, గత ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు జారీ చేసిన దాఖలాలు లేవని అన్నారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఒడిదుడుకులుగా ఉన్నా ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క తనకున్న శక్తి సామర్థ్యాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలు ఇంకా అభివృద్ధి చెందాలంటే బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే సాధ్య పడుతుందని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.పోలింగ్ విషయాల్లో, శాంతి భద్రతా విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే మండల కాంగ్రెస్ అధ్యక్షులకు,శాసనసభ సభ్యులకు, మంత్రి వర్యులకు విషయం తెలియజేరాగలరు,అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నెంబర్ 9133140013 ను సంప్రదించాలని పత్రికాముఖంగా కోరారు.

## నామినేషన్ కేంద్రాలను పర్యవేక్షించిన ఏసిపి వసుంధర యాదవ్



**కల్లూరు డిసెంబర్ 04 ప్రజా జ్యోతి** కల్లూరు మండల కేంద్రం పరిధిలోని ముగ్గు వెంకటాపురం గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ లో భాగంగా నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ పరిశీలించారు. నామినేషన్ కేంద్రంలో మౌలిక వసతులను పరిశీలించి నామినేషన్ల దరఖాస్తులు అందించటానికి వచ్చిన అభ్యర్థుల మరియు సీనియర్ సిటిజన్స్ కు ఇబ్బందులు తలెత్తకుండా కావలసిన మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా నామినేషన్ల ప్రక్రియను విజయవంతం చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తు లింగయ్య, కల్లూరు ఎస్సై డి. హరిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మర్లపాడు గ్రామ సర్పంచ్ స్థానానికి సీపీఎం,బిఆర్ఎస్ పోటీ



**వేంసూరు, డిసెంబ ర్0 4 (ప్రజాజ్యోతి):** వేంసూరు మండల పరిధిలోని మర్ల పాడు గ్రామ సర్పంచ్ ఎస్సీ జనరల్ కు మూడో దశ నామినేషన్లకు రెండో రోజైన గురువారం సీపీఎం బలపరిచిన అభ్యర్థి ఆటో కార్మికుడు బొందల యాకోబు, బిఆర్ఎస్,బీజేపీ,టీడీపీ పార్టీలు బలపరిచిన పిల్లి వెంకటేశ్వరరావు లు తమ అభ్యర్థిత్వానికి నామినేషన్ లు ఆర్ ఓ కార్యాలయంలో దాఖలు చేశారు.ఇరు పార్టీలకు చెందిన నేతలు,కార్యకర్తలు మల్లూరు చంద్రశేఖర్,దంకర శ్రీను,గంగ్ర సోమిరెడ్డి,దూబ శ్రీనివాస్ రెడ్డి,రాంమోహన్ రెడ్డి, బాల్దా రమేష్,నంబూరి రామలింగేశ్వరరావు,రాంబాబు,వీరంరాజు,వెంకటకృష్ణ రెడ్డి,భీమిరెడ్డి మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా మల్లు నందినమ్మ పుట్టినరోజు వేడుకలు

**మధిర ప్రజా జ్యోతి** స్థానిక అంబేద్కర్ సెంటర్లో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ మొండితోక నాగరాణి సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కేక్ కటింగ్ అనంతరం మాట్లాడుతూ పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ బాబు, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ మిర్యాల రమణ గుప్తా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, చెరుకూరి నాగార్జున,12 వార్డు అధ్యక్షుడు గద్దల విజయ్,11వా వార్డు డివిజన్ అధ్యక్షుడు మోదుగు బాబు, కాంగ్రెస్ నాయకులు రెడిపంగి యేసు, మహిళా నాయకురాలు పల్లె పోగు కల్పన, రూతమ్మ మరియు ఎస్సీ కాలనీ నాయకులు కటుకురి రఘు, కొమ్ము మస్తాన్ అభిమానులు నందినమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## మానవత్వాన్ని చాటుకున్న శ్రీ శ్రీ ఫుట్వేర్ అధినేత బబ్లు



**మధిర ప్రజా జ్యోతి**మన సంపాదనా లో కొంత పేదలు కూ సహాయం అందిస్తే దేవుని దీవెనలు.. తప్ప కుండా ఆ వెక్తి కీ దక్కుతాయ్ అని మన పూర్వికులు దయ వా గ్రంధాలూ ద్వారా తెలుసు కొనిచెప్పుతుంటారు.సరిగ్గా అదే బాటలో మానవ సేవే మాధవ సేవగా భావిస్తు చంద్రునికో నూలు పోగు లాగా కొంత పేద కు టుంబం అపదలో వుంది అని తెలిసి హృదయం చలించి పోయి ఈ చిన్న సహా యం అందించి నారు మధిర పట్నంలో సాయి బాబా గుడి రోడ్ లొ వున్నా శ్రీ శ్రీ ఫుట్ వేర్ యజమాని బబ్లు దెందుకురు ఎస్సీ కాలనీ లొ దీర్ఘాకాలిక అనారోగ్యం తో తెలంగాణ ప్రభుత్వం హాస్పటల్ లొ వైద్యం పొందిబెడ్ రిటర్డ్ గా వున్నా గొల్ల మందలనిఖిల్ కూ రెండు నెలలకు సరి పడ బియ్యం సరుకులు లంకా కొండ య్య ద్వారా ఆ కుటుంబం నేపథ్యంతెలుసు కొని వారికీ డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్, సిహెచ్ఓ వి వెంకటేశ్వర్లు కొండ య్య చేతులు మీద గా వారికీ నిత్య అవసరం సరుకులు అందించినరు. శ్రీ శ్రీ ఫుట్ వేర్ యజమాని బబ్లు నీ పలువురు అభినందించారు.

## ఎర్రుపాలెంలో మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి**అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క జన్మదిన సందర్భంగా గురువారం ఎర్రుపాలెం గాంధీ సెంటర్ నందు ఘనంగా ఎర్రుపాలెం గ్రామపంచాయతీ తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో మండల కాంగ్రెస్ కమిటీ బలపరిచిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గుడేటి స్వాతి ఆధ్వర్యంలో మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు మీడియా సెల్ చైర్మన్ మల్లెల లక్ష్మణరావు , మాజీ సర్పంచులు గుర్రాల విజయమ్మ మొగిలి అప్పారావుఆత్మ కమిటీ డైరెక్టర్ ధూపకుంట్ల పుల్లారావు మండల ముఖ్య నాయకులు బుర్ర వెంకటనారాయణ ఎర్రుపాలెం గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు అభిమానులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రెండవ రోజు పోటాపోటీగా కొనసాగిన నామినేషన్లు ప్రక్రియ

- 23 గ్రామ పంచాయతీలలో సర్పంచులు 53, వార్డు సభ్యులు 183 దరఖాస్తుల స్వీకరణ






**కల్లూరు డిసెంబర్ 04 ప్రజా జ్యోతి** కల్లూరు మండల వ్యాప్తంగా రెండవ రోజు 23 గ్రామపంచాయతీలలో సర్పంచ్ల అభ్యర్థులు తమ ఫ్యానెల్ వార్డు సభ్యులతో కలసి భారీ ర్యాలీతో పండుగ వాతావరణాన్ని తలపించేలా సర్పంచులు వార్డు మెంబర్లు నామినేషన్ ప్రక్రియ జోరుగా సాగింది. గురువారం కల్లూరు మండల పరిధిలోని పోచారం గ్రామ పంచాయతీ నామినేషన్ కేంద్రంలో పోచారం టిఆర్ఎస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగా కట్ట ధనమ్మ ,మర్లపాడు కాంగ్రెస్ పార్టీ సర్పంచిగా బండి వీరబాబు, చిన్న కోరుకొండి గ్రామపంచాయతీ సర్పంచిగా యాస భాగ్యలక్ష్మి, యజ్ఞ నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచిగా కంచ పోగు సుజాత, పేరువంచ కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థులుగా కీసరి మోహన్ రెడ్డి, కీసరి మధుసూదన రెడ్డి, పేరువంచ ఇండిపెండెంట్ అభ్యర్థిగా కొండపల్లి వాసు, పేరువంచ బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా అంకిరెడ్డి వెంకట్రెడ్డి, ముగ్గు వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా రావి పాపారావు, పెద్ద కోరుకొండి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మాదిరాజు శైలజ, టిఆర్ఎస్ పార్టీ పెద్ద కోరుకొండి సర్పంచి అభ్యర్థిగా మచ్చ పద్మావతి, వివిధ పార్టీల సర్పంచులు రెండవ రోజు నామినేషన్లు భారీ ర్యాలీలతోనూ తమ ప్యానెల్ వార్డు సభ్యులతో కలిసి నామినేషన్లు వేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలే జీవితానికి ప్రాణదానం..

## అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క

**మధిర ప్రజా జ్యోతి** జీలుగుమాడులో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని జన్మదిన సందర్భంగా షేర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో మల్లు నందిని విక్రమార్క చే మొక్కలు నాటి తధానంతరం బర్త్డే కేక్ అందరి సమక్షములో కట్ చేశారు. ఈ సందర్భంగా మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా పెద్ద మొత్తంలో మొక్కలు నాటడం చాలా సంతోషంగా ఉన్నదని మనిషికి జీవనధారం మొక్కలే అని మరియు మత్తు పదార్థాల పునరావాస కేంద్రంలో ఉన్న వారితో మరొక రోజు మాట్లాడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేర్ సేవా సంస్థ డైరెక్టర్ గోపాలరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల రమణగుప్త, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ కుమార్, రిటైర్డ్ ఎంపీడీఓ మాధవరపు నాగేశ్వరావు,రావూరి రంగయ్య, యన్నం కోటేశ్వరరావు, షేర్ సిబ్బంది మరియు బాధితులు పాల్గొన్నారు.

